


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 26, డిసెంబర్ 2023 పేజీలు: 04


# పార్లమెంట్ బరిలో మంగళపల్లి శ్రీనివాస్

- పార్లమెంట్ సభ్యుడిగా ఆమోదయోగ్యుడు..
- మలిదశ ప్రత్యేక్య తెలంగాణ రాష్ట్ర సాధన క్రియాశీలకంగా ఉద్యమం నేత
- ప్రస్తుతం తోరూరు జెడ్పిటిసిగా ఉన్న శ్రీనివాస్
- ప్రజా సేవకుడుగా ఉంటూ మన్ననలు పొందుతూ..
- బీఆర్ఎస్ తీర్థం.. గులాబి పార్టీ పెద్దల మనసులో సమర్థుడు
- ఎర్రబెల్లికి అత్యంత సన్నితుడిగా పేరు
- బిఆర్ఎస్‌లో చురుకైన పాత్ర పోషిస్తున్న శ్రీనివాస్
- విద్యావంతుడు... ▪ నిత్యకృషివలుడు
- పలు రంగాలలో ప్రమేయం..
- కాలం ఒడిలో మమకారంగా ఎదిగిన మంగళపల్లి శ్రీనివాస్



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 25:

ఓ సామాజిక కార్యకర్తగా ఉంటూ విద్యా వంతుడు సామాజిక సేవలో అందవేసిన చెయ్యి.చదువే సామాజిక ఉన్నతికి భూషణమని తెలుసుకున్న శ్రీనివాస్ 1990లో కాకతీయ యూనివర్సిటీ నుండి డిగ్రీ పట్టపొందాడు.దళిత సామాజిక వర్గానికి చిన్నప్పటి నుండి సామాజిక సేవ చేయాలనే లక్ష్యంతో చదువుతో పాటు పలు సామాజిక సేవ సంస్థలతో ప్రత్యేక్ష సంబంధాలు ఏర్పాటు చేసుకొని అనేక సేవాకార్యక్రమాలు చేసి మంచి సామాజిక కార్యకర్తగా పేరు తెచ్చుకున్నాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమాలలో తొర్రూర్ డివిజన్, ఇతర ప్రాంతాలలో క్రియాశీలక పాత్రపోషించారు. ఉద్యమంలో చేపట్టిన పలు ఆందోళన కార్యక్రమాలో ప్రత్యేక్షంగా పాల్గొన్నాడు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ లో ఉంటూ అంచె లంచలుగా మిగతా 2లో..





2 లో..

## మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టి

## ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన కొనసాగాలి



2 లో..

# పార్లమెంట్ బరిలో మంగళపల్లి శ్రీనివాస్

(మొదటిపేజీ తరువాయి..)

ఎదిగారు..ఆపార్టీ తరపున 2019లో తొర్రూరు నుంచి జడ్పీటీసీగా ఎన్నుకోబడి మహబూబాబాద్ జిల్లా పరిషత్తులో ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్నాడు.జిల్లా అభివృద్ధితో పాటు తొర్రూరు డివిజన్‌కు రావలసిన నిధుల విషయంలో పార్టీ పెద్దలతో పాటు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నిధులు విడుదల చేయించి అభివృద్ధికి కృషి చేస్తున్నాడు.అనతి కాలంలోనే బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తలలో నాలుకలా...

ఉంటూ నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి,పార్టీ పెద్దల ఆదేశాల మేరకు తొర్రూరు, ఇతర ప్రాంతాలలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నాడు..మంగళపల్లి శ్రీనివాస్. పార్టీలో చేరక ముందు ఉమెన్ ఎంపవర్‌మెంట్, అవేర్‌నెస్ ఆఫ్ దళిత్ అండ్ లీగల్ ఇష్యూస్, యూత్ ఎంపవర్‌మెంట్ ఆక్టివిటీస్, చైల్డ్ అండ్ బాండెడ్ లేబర్ ఇష్యూస్,అవేర్‌నెస్ క్యాంపెనింగ్ ఎగినెస్ట్ ఫర్మర్ సొల్యూషన్, అవేర్‌నెస్ ఇష్యూస్, హెచ్ఐవీ ఎయిడ్స్ అండ్ టీబీ,కుష్టి రోగులకు వైద్య శిబిరాలు నిర్వహించారు.ఇలా పలు స్వచ్ఛంధ సంస్థలలో పని చేసిన మంగళపల్లి శ్రీనివాస్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యంగా హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో రాజకీయ నాయకులకు, ప్రజలకు సుపరిచితులు.అన్ని వర్గాల ప్రజలతో సత్స%శీ%బంధాలు కల్గిన మంగళపల్లి శ్రీనివాస్‌కు ఎస్సీ రిజర్వేషన్ అయిన వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గం నుండి ఎంపీ టికెట్ ఇవ్వడం సముచితంగా ఉంటుందని పలువురు నాయకులు భావిస్తున్నారు.















## మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలపై

# ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టి

- పాల సీతలీకరణ కేంద్రంను అకస్మతిక తనిఖీ
- అడ్డ కూలీల సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే
- సామాన్య ప్రజలతో కలిసి టీ, టిఫిన్..

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 25**

అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సోమవారం ఉదయము మార్నింగ్ లో భాగంగా పాల స్థితిలీ కరణ కేంద్రమును ఆకస్మితిగా తనిఖీ చేశారు. పాల రైతులకు రాష్ట్ర ప్రభుత్వము ఎల్ల వేళలా అండగా ఉంటుందని మరియు పాల కేంద్రంలో అక్రమాలకు దారి లేకుండా ఇప్పటి నుంచి పటిష్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గతంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్య తీసుకుంటామని తెలియజేస్తూ సంబంధిత పాలశితలి కరణ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి గ్రామాల నుంచి వచ్చే పాల



రైతులకు సమస్య లేకుండా యధావిధిగా పాలుగొనాలని సూచించడం జరిగినది. అదేవిధంగా అచ్చంపేట అంబేద్కర్ కూడలిలో ఉన్నటువంటి అడ్డ కూలీలతో మాట్లాడే వారికి ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది అతి త్వరలో కూలీలకున్న సమస్యను పరిష్కరిస్తానని వారితో తెలియజేయడం జరిగినది. అదేవిధంగా రోడ్డుపై వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలను కూడా తెలుసుకొని వారి సమస్యలపై కూడా దృష్టి పెడతానని చెప్పాడం జరిగినది. తదనంతరం అక్కడే ఉన్నటువంటి సామాన్య ప్రజలతో కలిసి అల్పాహారము ఆరగించడం జరిగినది. దానిని గమనించిన ప్రజలు ప్రజా నాయకుడు ఇలా ఉండాలని వారిలో వారు ముచ్చటించుకుంటున్నారు.





# ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన కొనసాగించాలి

- ప్రజలను విస్మరించి పాలన కొనసాగిస్తే ప్రజా క్షేత్రంలో నిలబడి పోరాడుతాం
- ప్రజాక్షేత్రంలో ఎవరు గెలవాలో ఎవరు నిలవాలో ప్రజలే న్యాయనిర్ణేతలు
- పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఎవరిపై నిందలు వేయలేదు
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 25:**

ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు సేవలందిస్తూ పరిపాలన కొనసాగిస్తే ప్రతిపక్షం గా ఉన్న మేము వారికి మా సలహాలు, సూచనలు అందిస్తామని, ప్రజలను విమర్శిస్తూ పరిపాలన కొనసాగిస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ పరిపాలన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత మాదన్నారు. పదేళ్లలో ఎవరిని బెదిరించడం కానీ, ఇబ్బందులు పెట్టడం కానీ చేసింది లేదని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాక్షేత్రంలో ఎవరు గెలువాలో ఎవరు నిలబడాలో ప్రజలే న్యాయ నిర్ణేతలు అన్నారు. ఓటమితో నియోజకవర్గము నుండి వెనక్కి పోయే ప్రసక్తే లేదన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండి తీరుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లు వెంటనే అమలు చేయాలన్నారు. అచ్చంపేట నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు 24 గంటలు అండగా ఉంటుందన్నారు.నేను గెలిచిన, ఓడిన ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, ఎంపీపీ శాంతభాయి లోక్య నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసీరాం నాయక్, పదర జెడ్పీటీసీ రాంబాబు నాయక్, కౌన్సిలర్లు మను పటేల్, అంతటి శివ, తగురం శ్రీను, సోమ్లు నాయక్, నాయకులు అమీనోద్దీన్, జిల్లా నాయకులు చెన్నకేశవులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

- ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలి
- ఆరోగ్యంపై శ్రద్ధ తప్పనిసరి
- మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 25:**

క్రీడా రంగం,వ్యాయామ విద్యకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ సూచించారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా జట్టుకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలో జిల్లా నలుమూలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు,సీనియర్ వెటరన్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలలో తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా 35 సంవత్సరాల నుండి 90సంవత్సరాల పైబడిన క్రీడాకారులకు 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు, 800మీటర్లు, 1500మీటర్లు, 5,000మీటర్లు, 10,000మీటర్ల పరుగు పందెం,వాకింగ్,లాంగ్ జంప్, హై జంప్,ట్రిపుల్ జంప్,షార్ట్ పుట్,హ్యామర్ త్రో,డిస్కస్ త్రో,జావెలిన్ త్రో తదితర అంశాలలో ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీను యాదవ్ మాట్లాడుతూ...... క్రీడలతో మానసిక ఒత్తిడిని జయించవచ్చని, ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటే జీవితంలో ఏదైనా సాధించగలమని తెలిపారు. ప్రస్తుత జీవనం పై ఆధునిక పోకడల ప్రభావం,మానసిక ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, క్రీడల ప్రాధాన్యత,క్రీడల్లో వస్తున్న మార్పులు తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి రాష్ట్రస్థాయికి పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వడ్ల కఅమలాకర్, సంయుక్త కార్యదర్శులు సుభాషిణి, రాజన్ గౌడ్, లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు, అసోసియేషన్ సభ్యులు లక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రకాష్, నరేందర్, బాల సుబ్రహ్మణ్యం, వెటరన్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సెవెంత్ డే చర్చికి సర్పంచ్ భాగం శ్రీనివాసరావు మైకు, మౌత్‌ల వితరణ

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 25,మాగి ముఖేష్,బోనకల్లు ప్రతినిధి:**



గోవిందాపురం ఏ గ్రామం లో సెవేంత్ డే చర్చి క్రిస్మస్ వేడుకలు లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు సంఘం పెద్దలు పాస్టర్ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు కి శాలువా కప్పి సన్మానించి క్రిస్మస్ కేక్ కట్ చేయించిన చర్చి సంఘ పెద్దలు ఈ సందర్భంగా సర్పంచ్ చర్చి కావలసిన వస్తువులు మైక్ మౌత్ లను వితరణ అందించారు సంఘం పెద్దలు మహిళలు పాస్టర్ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.సర్పంచ్ బాగం శ్రీనువాసరావు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా గ్రామ ప్రజలు ఎంతో ఆదరణ అభివృద్ధి పనులు లో దేవుడు తో పాటు గ్రామ ప్రజలు కూడా సాకారం అందించారు గ్రామ ప్రజలు కూడా నా తరుపున దేవుని తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ముందు ముందు గ్రామ ప్రజలు చేసే అభివృద్ధి పనులు లో తన కలిసి అభివృద్ధి తోడ్పాటు అందించాలని కోరారు గ్రామ ప్రజలు లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ క్రిస్మస్ వేడుకలు కార్యక్రమంలో సెవెంత్ డే పాస్టర్ గారు గ్రామ ప్రజలు సర్పంచ్ బాగం శ్రీనువాసరావు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 25:**

మండలంలోని ఆయా గ్రామాల్లో, పట్టణంలోని ఆయా చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగాయి. సోమవారం తెల్లవారుజామున ఉదయం నాలుగున్నర గంటలకే ప్రాతఃకాల ఆరాధనతో క్రిస్మస్ మహొత్సవం ప్రారంభమైంది. అర్ధరాత్రి నుంచే కేక్‌లు కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. పట్టణంలోని బిలీవర్స్ ఈస్టర్ను చర్చ్, సెయింట్ పాల్ చర్చ్ ఈఎస్ఐ చర్చిలలో వేడుకలు వైభవంగా జరిగాయి.అనంతరం రెవరెండ్ ఫాదర్ నిరీక్షణ రావు భక్తులకు దైవ సందేశాన్ని ఇచ్చారు. భక్తి గీతాలాపనలు, క్రిస్మస్ సందేశాలు, మిరుమిట్లు గొలిపే



విద్యుద్దీపాలం కరణలతో చర్చిలు శోభాయ మానంగా వెలుగొందాయి. ఏసు జనన నాటిక,పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. రెవరెండ్ ఫాదర్ దేవ సహాయం, పాస్టర్లు సునీల్, శేఖర్, రాజు, పీటర్ , తిమోతి, రంజిత్ పాల్, కృష్ణమోహన్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ సంబరాలు

- విద్యుత్ కాంతులతో చర్చి మందిరాలు
- యేసయ్యను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు
- పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, స్వీట్స్ పంపిణీ
- అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు




**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 25:**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రధాన చర్చి మందిరాలలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా విద్యుత్ అలంకరణలతో చర్చిలను



తీర్చిదిద్దారు. సోమవారం క్రిస్మస్ వేడుకలను కన్నుల పందు గగా నిర్వహించుకోవడం జరిగింది. గ్రామ గ్రా మాన చర్చి మందిరాలలో యేసయ్య ప్రార్థనలు చేస్తూ, పాస్టర్లతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. మరికొన్నిచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా స్వీట్స్, కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహిం చుకున్నారు. క్రిస్మస్ పర్వది నం శుభ సందర్భం గా ప్రతి ఒక్కరూ అలింగణం చేసు కొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు నిర్వహించుకున్నారు. రాత్రంతా జాగారాలతో ఉండి అర్ధరాత్రి 12 గం, క్రిస్మస్ వేడుకలు జరు పుకున్నారు.

**ఎమ్మెల్యే పలు చర్చి మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు..**

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు క్రిస్మస్ సందర్భంగా ప్రార్థన మందిరాల లో ప్రత్యేక నిర్వహించారు. నియోజకవర్గం లోని పలు చర్చి మందిరాలలో పర్యటించి క్రిస్మ స్ పండుగ సందర్భంగా క్రిస్మస్ సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్ర మంలో మన్ననూరు గ్రామానికి చెందిన బొంత ప్రసంగి, మంచెల లక్ష్మీపతి, పరంజ్యోతి, మం తటి పాండు, రాగం వెంకటేష్, బాలయ్య, కేశవ రావు, బోయిని కృష్ణయ్య, బాలస్వామిలతో పాటు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి మంగళవారం వైద్య సేవలు

- జడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ

**అచ్చంపేట, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 25**

అచ్చంపేట నియోజకవర్గం లోని క్రిస్టమస్ పండుగ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అచ్చంపేట నియోజకవర్గం ప్రజల కోసం ప్రతి మంగళవారం రోజున వైద్య సేవలు అందిస్తామని తెలియజేశారు. ఇట్టి వైద్య సేవలను నియోజకవర్గ ప్రజలు వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.





# అరిపిరాల సిఎస్ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 25:**

మండలం కేంద్రం లోని అరిపిరాల గ్రామంలో సోమవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక సిఎస్ఐ చర్చిలో కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ కుటుంబ సమేతంగా ప్రార్థనలు చేసి తదనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ క్రీస్తు జననం మానవ చరిత్రని మలుపు తిప్పిందని ఏసుప్రభు నడిచిన మార్గం బోధించిన బోధనలు కోట్లాదిమంది ప్రజలకు ఆదర్శనీయం అయ్యాయని తెలుపుతూ పాప భారాన్ని మోస్తున్న మానవులకు పాప బంధాల నుండి విముక్తి కలిగించి పునీతులుగా చేయటానికి స్వయంగా దేవుడే మానవ రూపంలో భూలోకంలోకి అడుగుపెట్టిన రోజే ప్రజలంతా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్నారని అన్నారు.శాంతి కరుణ సహనం ,ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం అందరికీ ఆదర్శనీయం ఆచరణిమన్నారు.. ఈ కార్యక్రమంలో దయాసిస్ కౌన్సిల్ మెంబర్ తలారి అశోక్, సిఎస్ఐ చర్చిపాస్టర్ రమేష్,భక్తులు సుంచు స్వరూప,తలారి రజిత, అమూల్య, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపురం ఆర్.సి.యం చర్చిలో క్రిస్మస్ వేడుకలు

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 25,మాగి ముఖేష్,ఎర్రుపాలెం ప్రతినిధి:**

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం ఆర్ సీ ఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్రుపాలెం మండల ఇన్చార్జ్ మేకల రమేష్.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరావు శ్రీనివాసరావు,కన్నయ్య,ఏసు పదం,తదితరులు పాల్గొన్నారు.





# క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ

- ప్రభుత్వం అందించిన క్రిస్టమస్ కానుకను పంపిణీ
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ డిసెంబర్ 25**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా.అచ్చంపేట పట్టణంలోని హొసన్న మందిరం, షాలెం ఎం.బి చర్చ్, ఐ.పి.సి చర్చ్ మరియు సీయోను యం.బి చర్చిలలో జరుగుతున్న వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా పలకరిస్తూ, పర్వదిన సందర్భంగా దుస్తులను పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు.మానవాళి అంత సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటు.ధర్మాన్ని ఆచరించేవారికి ధైర్యం మెండుగా ఉంటుంది అనేందుకు ఏసు క్రీస్తు జీవితమే ఒక తార్కాణం.ధర్మం కోసమే పెద్దలను ప్రశ్నించి శిలువ ఎక్కారు.అయినప్పటికీ ఏ దశలోనూ భయపడకుండా తన సువార్తను ఎంతో సహనంతో, సాహసంతో ప్రవచించారు. క్షమ, కరుణ,ప్రేమ, త్యాగం అనేవి మానవ జీవితానికి అవసరమని. వాటిని పాటించాలని చెప్పిన క్రీస్తు బోధనలను అందరూ ఆచరించాలి అని తెలియజేశారు. అదేవిధంగా క్రిస్టియన్ సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి అదేవిధంగా క్రిస్టమస్ కేకు కట్ చేసి ప్రభుత్వం నుంచి వచ్చిన క్రిస్టమస్ కానుక క్రిస్టియన్ సోదరీమణులకు అందజేయడం జరిగినది.దానితోపాటే క్రిస్టియన్ సోదరులు చేయించినటువంటి గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది.

# జీవో 46 రద్దు చేయిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 25**

జీవో నెంబర్ 46 ను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుందని, దాని త్వరలో రద్దు చేసే అవకాశాలు ఉన్నాయని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పోలీస్ అభ్యర్థి మన్నాన్ అడిగిన ప్రశ్నకు ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వేసిన పోలీస్ రిక్రూట్మెంట్ లో చాలా ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.జీవో నెంబర్ 46 ద్వారా గ్రామీణ ప్రాంతాల పోలీస్ అభ్యర్థులు ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు జీవో నెంబర్ 46 గురించి మహబూబ్నగర్, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.ఈ ఇష్యూ పై సీఎం సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.దీనిపైన ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.ఈ ఇష్యూ కోర్టులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందిస్తూ ఉండడంతో అభ్యర్థులు ఎవరు భయాందోళనకు గురి చెందవద్దని, 100% 46 జీవోను రద్దు చేయడం జరుగుతుందని, ఇది పీపుల్స్ గవర్నమెంట్ అని అభ్యర్థులను విజ్ఞప్తి చేశారు.



# భాగం సేవా ఫౌండేషన్ వితరణ

- క్రిస్మస్ సందర్భంగా చర్చి నిర్వాహకులకు రూ.15వేల విలువ గల ఆమ్ప్లిఫైర్ వితరణ

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 25,మాగి ముఖేష్,బోనకల్లు ప్రతినిధి:**

పలువురికి ఆదర్శంగా నిలుస్తూ భాగం సేవా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ భాగం రాకేష్ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలోని ఆర్.సి.ఎం చర్చి నిర్వాహకులకు రూ 15000 ల విలువగల ఆమ్ప్లిఫైర్ సౌండ్ సిస్టం ను వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా భాగం సేవ ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ సేవ ఫౌండేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు తల పెడతామన్నారు.ఇప్పటివరకు ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలో మూడు గ్రామ పంచాయతీలలో వీధిలైట్లను వితరణగా అందజేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వెనకడుగు వేయకుండా తమ సేవలను కొనసాగించారు.తమ సేవ ఫౌండేషన్ ద్వారా క్రీడారంగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారు.సేవలు కొనసాగించడం హర్షణీయమని పలువురు అభినందనలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భాగం పాపారావు మండల నాయకులు భాగం నాగేశ్వరరావు కావూరి వెంకటరావు గుండపనేని రాజేంద్ర బాబు ఎస్కే రంజాన్ వలి గండమాల రాయప్ప శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# క్లాస్మేట్ క్లబ్ అచ్చంపేట డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**అధ్యక్షునిగా పెద్ది మురళి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి ప్రసాద్**

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 25**

క్లాస్మేట్ క్లబ్ డివిజన్ 2024 కార్యవర్గ ఎన్నికల కోసం సోమవారం రోజు అచ్చంపేట లోని క్లాస్మేట్ క్లబ్ కార్యాలయం నందు 12.30 మధ్యాహ్నం గంటలక సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో అత్యధిక సభ్యులు పాల్గొని నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. క్లబ్ నూతన అధ్యక్షునిగా పెద్ది మురళి, ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి సాయి ప్రసాద్, కోశాధికారిగా కొట్ర రమేష్, ఉపాధ్యక్షునిగా జూలూరి ప్రదీప్ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన కమిటీ ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి నరేష్, గోపాల్ నాయక్, క్లబ్ సభ్యులు పొల సాయిరాం, గార్లపాటి పాండురంగం, కపిలవాయి విశ్వేశ్వరయ్య పాల్గొన్నారు.

